PRGI No: TGBIL/25/A0946

# విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక

approved by Govt of INDIA, TELANGANA

DK MEDIA

OUR SERVICES
* NEWS PAPER
* NEWS CHANNEL
* DK GRAPHICS
* DK ADS & PROMOTIONS
* DK PRINTERS
* DK PUBLICATIONS

WE'RE HIRING REPORTERS

for more details 9440711117, www.vishalajyothi.com

వరంగల్ సంపుటి : 02 సంచిక : 29 గురువారం, ఆగస్టు 27 2026, పేజీలు - 4 వెల : 5 రూ/-

### ఒలింపిక్స్‌లో తెలంగాణ సత్తా చాటేలా

# కొరియా స్పోర్ట్స్ వర్సిటీతో ఒప్పందం

**హైదరాబాద్ :** పల్లెలు, పట్టణాల నుంచి ఒలింపిక్ పోడియం వైపు ప్రయాణానికి తెలంగాణ సిద్ధమవుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. యంగ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ కొరియా నేషనల్ స్పోర్ట్ యూనివర్సిటీతో ఎంవోయూ చేసుకుంది. ఎంవోయూపై హర్షం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రపంచంలోని అత్యున్నత క్రీడా ప్రతిభ సంస్థల్లో ఒకటైన కేఎన్ఎస్‌యూతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఎంవోయూ చేసుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు.కేఎన్ఎస్‌యూలో శిక్షణ పొందిన అథ్లెట్లు 16 మంది ఉన్నారు : దక్షిణ కొరియా వెళ్లినప్పుడు కేఎన్ఎస్‌యూ బృందాన్ని కలిసి భాగస్వామ్యంపై చర్చించిన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీతో ఎంవోయూ తెలంగాణ క్రీడా ప్రతిభకు అథ్లెటిక్ శిక్షణ, స్పోర్ట్స్ సైన్స్, అత్యున్నత స్థాయి విద్య విధానాలకు వారధిగా సీఎం అభివర్ణించారు. పారిస్ ఒలింపిక్స్‌లో దక్షిణ కొరియా 31 పతకాలు సాధించగా అందులో కేఎన్ఎస్‌యూలో శిక్షణ పొందిన అథ్లెట్లు 16 మంది ఉన్నారని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. కేఎన్ఎస్‌యూ విశిష్ట సంస్కృతి రాష్ట్రానికి తీసుకురావాలనుకుం టున్నామని తెలిపారు.యంగ్ ఇండియా, స్పోర్టింగ్ ఇండియా : తెలంగాణ రాష్ట్రంలో యువ అథ్లెట్లకు ప్రపంచ స్థాయి క్రీడా సామర్థ్యాలు నేర్చుకునే కొత్త అవకాశాలు సృష్టించేలా ఎంవోయూ చేసుకోవడంలో క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, అధికారులు కీలక పాత్ర పోషించారంటూ




రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. మన దేశం 2036 ఒలింపిక్స్ వైపు చూస్తున్న సందర్భంలో కేవలం ఆతిథ్యం ఇవ్వడమే కాకుండా, భారత్ గర్వకారణంగా నిలిచే క్రీడాకారులను తయారు చేసేందుకు తెలంగాణ సిద్ధమవుతోందన్న సీఎం యంగ్ ఇండియా, స్పోర్టింగ్ ఇండియా అంటూ వ్యాఖ్యానించారు.

### నేపాల్ ప్రధాని బాలెన్ షాతో మాట్లాడిన మోదీ-

# మానవతాసాయం చేస్తామని హామీ



**న్యూ ఢిల్లీ :** మెరుపు వరదలతో అతలాకుతలమైన పొరుగు దేశం నేపాల్‌కు అన్ని విధాలా అండగా ఉంటామని భారత ప్రధాని నరేంద్రమోదీ హామీ ఇచ్చారు. వరద ప్రభావిత నేపాల్‌కు సాధ్యమైనంత మానవతాసాయం, సహాయక చర్యలను అందిస్తామని స్పష్టం చేశారు. నేపాల్ ప్రధాని బలెన్ షాతో ఫోన్‌లో మాట్లాడిన మోదీ, ఈ కష్టకాలంలో భారత ప్రజలు నేపాల్ సోదరసోదరీమణులకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. వరద బీభత్సంతో జరిగిన ప్రాణనష్టం పట్ల ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తంచేశారు.బుధవారం ఉదయం స్థానిక కాలమానం ప్రకారం 9 గంటల ప్రాంతంలో వచ్చిన ఈ ఆకస్మిక వరద వల్ల రసువా, ధాడింగ్ జిల్లాల్లోని నదీ పరీవాహక ప్రాంతాల్లో తీవ్ర విధ్వంసం చోటుచేసుకుంది. మెరుపు వరదల్లో 384 మంది ప్రయాణికులు గల్లంతైన ట్లు నేపాల్ టూరిజం బోర్డు వెల్లడించింది. వీరిలో 291 మంది విదేశీయు లు కాగా, 93 మంది నేపాల్ పౌరులు ఉన్నారు. గల్లంతైన విదేశీయుల్లో అత్యధికంగా 105 మంది భారతీయ పర్యాటకులు, 37 మంది ఎన్నారైలు ఉన్నట్లు పేర్కొంది. వీరితో పాటు అమెరికా, బ్రిటన్, మలేసియా, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, నెదర్లాండ్స్‌కు చెందిన పర్యాటకులు కూడా వరదల్లో చిక్కుకుపోయినట్లు గుర్తించారు. బాధితులు, పర్యాటకుల సమాచారం కోసం నేపాల్ టూరిజం బోర్డు ప్రత్యేక సహాయక నంబర్లను అందుబాటులోకి తెచ్చింది.

### భట్టి విక్రమార్కతో భేటీపై క్లారిటీ ఇచ్చిన రాజగోపాల్ రెడ్డి

## తనది స్వచ్ఛమైన కాంగ్రెస్ రక్తమని వ్యాఖ్య



**హైదరాబాద్ :** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో జరిగిన భేటీపై మునుగోడు ఎమ్మె ల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. బుధవారం ప్రజాభవన్‌లో ఉపముఖ్య మం త్రిని కలిసిన ఆయన, కేవలం నియోజ కవర్గ అభివృద్ధి, నిధుల కేటాయింపులపై చర్చించేందు కే ఈ భేటీ జరిగిందని వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన రాజగోపాల్ రెడ్డి, తాను కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్న సీనియర్ నాయకుడినని పేర్కొన్నా రు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తాను తీవ్రంగా వ్యతిరేకించానని, 2018 ఎన్నికల్లో ఎంతోమంది సీనియర్లు ఓటమి పాలైనప్పటికీ మునుగోడు ప్రజలు తన వెంటే నిలిచారని ఆయన గుర్తుచేశారు. తన వ్యాఖ్యలు పార్టీ బలోపేతం కోసమే తప్ప, ఎవరినీ వ్యక్తిగతంగా విమర్శించేందుకు కాదని స్పష్టం చేశారు. “మాది స్వచ్ఛమైన కాంగ్రెస్ రక్తం. ఎన్నికల సమయంలో కొత్తగా వచ్చిన వారికి టికెట్లు కేటాయించారు. అయితే, పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత నాయకత్వంపై ఉంది” అని ఆయన వ్యాఖ్యానించారు.మంత్రి కొండా సురేఖకు సంబంధించిన వివాదంపై స్పందిస్తూ, ఈ విషయంలో పార్టీ అధిష్ఠానం నిర్ణయమే అంతిమమని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పందించారని, క్రమశిక్షణ సంఘం కూడా సంబంధిత వ్యాఖ్యలపై పీసీసీకి నివేదిక సమర్పించిందని తెలిపారు. తనపై విమర్శలు చేసే వారు ముందుగా ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించిన ఆయన, తాను ఎల్లప్పుడూ పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉంటానని వెల్లడించారు. రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేయడమే తమ ప్రధాన లక్ష్యమని రాజగోపాల్ రెడ్డి పునరుద్ఘాటించారు.

### భారీగా డిఫెన్స్ మద్యం బాటిళ్లు

# స్వాధీనం

**హైదరాబాద్, ఆగస్టు 26:** నగరంలోని తార్నాక ప్రాంతంలో నిర్వహించిన దాడుల్లో భారీగా డిఫెన్స్ మద్యం బాటిళ్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం స్వాధీన పరుచుకుంది. మొత్తం 67 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుంది. వీటి విలువ రూ.2లక్షలు ఉంటుందని వివరించింది. తార్నాకలో ఓ వ్యక్తి డిఫెన్స్ మద్యం బాటిళ్లు విక్రయిస్తున్నట్లు.. ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంకు సమాచారం అందింది.దీంతో ఆ ఇంటిపై బుధవారం దాడి చేసింది. ఈ నేపథ్యంలో ఆ ఇంటి యజమాని వద్ద తొలుత పది మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుంది. అనంతరం ఆ ఇంట్లో సోదాలు చేపట్టింది. ఈ సందర్భంగా మరో 57 బాటిళ్లను గుర్తించింది. వాటిని కూడా స్వాధీనం చేసుకుంది.పట్టుబడిన బాటిళ్లు కర్ణాటక, హర్యానా రాష్ట్రాలకు చెందినవని స్పష్టం చేసింది. ఈ మద్యం బాటిళ్లు విక్రయిస్తున్న వ్యక్తి.. మాజీ సైనికుడి కుమారుడు ఆర్. మాధవన్‌గా గుర్తించామని పేట్టుబడిన బాటిళ్లు కర్ణాటక, హర్యానా రాష్ట్రాలకు చెందినవని స్పష్టం చేసింది. ఈ మద్యం ఎర్కొంది. అతడిని సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అప్పగించామని ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం వివరించింది.

### జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ‘సంజీవని’

# ఏఐ ఆధారిత ఆరోగ్య సేవలు

**అమరావతి:** రాష్ట్రంలో 2027 జనవరి 1 నుంచి “సంజీవని” ప్రాజెక్టును అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. కుప్పం, చిత్తూరులో వచ్చిన ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఏఐ ఆధారిత ఆరోగ్య సేవలను విస్తరించేందుకు 90 రోజుల కార్యాచరణను అధికారులు సిద్ధం చేశారు. ఆరోగ్య డేటా భద్రత, డిజిటల్ హెల్త్ రికార్డులు, ప్రజలకు నేరుగా హెల్త్ అప్డేట్స్ అందించే వ్యవస్థతో ఏపీని వైద్య రంగంలో ఆదర్శంగా నిలపాలని అధికారులకు సీఎం సూచించారు.సంజీవని పథకం అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రాజెక్టును విస్తరించేందుకు అధికారులు 90 రోజుల ప్రణాళికను సీఎంకు వివరించారు. ఇందులో బేస్‌లైన్ అధ్యయనం, డిజిటల్ మౌలిక వసతుల ఏర్పాటు, వైద్య సిబ్బందికి శిక్షణ, సర్టిఫికేషన్, జాతీయ, రాష్ట్ర పోర్టల్స్‌తో అనుసంధానం వంటి అంశాలను చేర్చారు. మొత్తం 28 జిల్లాల్లో వైద్య సిబ్బందికి ఈ పథకం అమలుపై శిక్షణ ఇవ్వనున్నారు. వైద్య సేవలను ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్ విధానంలో అందించాలని సీఎం చంద్రబాబు సూచించారు.ఏఐ ఆధారిత ఆరోగ్య వ్యవస్థ: చికిత్సతో పాటు ప్రజల ఆహారపు అలవాట్లు, ఆలోచనా విధానంలో ఆరోగ్యకరమైన మార్పులు తీసుకురావాలని దిశానిర్దేశం చేశారు. హోమియోపతి, ఆయుర్వేదం, యోగా, ప్రాణాయామంతో పాటు ఆధునిక వైద్య విజ్ఞానాన్ని సమన్వయం చేయాలని ఆదేశించారు. ఏఐ డాక్టర్ సేవలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. స్క్రీనింగ్ నుంచి చికిత్స, ఫాలోఅప్ వరకు ఏఐ ఆధారిత ఆరోగ్య వ్యవస్థను అభివృద్ధి చేయాలన్నారు. వైద్య డేటా భద్రత, గోప్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ సమగ్ర డ్యాష్‌బోర్డును రూపొందించాలని సీఎం దిశానిర్దేశం చేశారు.కుప్పం,



చిత్తూరు ఫలితాలతో పక్కాగా కార్యాచరణ: ఆస్పత్రుల్లో పారిశుద్ధ్యంతో పాటు వివిధ ఔట్‌సోర్సింగ్ సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం అధికారులకు సూచించారు. సమర్థవంతంగా సేవలు అందించని ఔట్‌సోర్సింగ్ సంస్థలను తొలగించే విధానం రూపొందించాలన్నారు. ప్రజల్లో వైద్య వ్యవస్థపై విశ్వాసం పెరిగేలా సేవలు ఉండాలని మొబైళ్లకు నేరుగా ఆరోగ్య సంబంధిత సమాచారం చేరేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని ఆదేశించారు. కుప్పం, చిత్తూరు ప్రాంతాల్లో సంజీవని ప్రాజెక్టు అమలు వల్ల వచ్చిన ఫలితాలను సమీక్షలో అధికారులు వివరించారు. చిత్తూరులో హైపర్‌టెన్షన్ కేసుల్లో 56 శాతం నియంత్రణలోకి రాగా, డయాబెటిస్ కేసుల్లో 16 శాతం తీవ్రత తగ్గినట్టు తెలిపారు.

### హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను

# రేవంత్ ప్రభుత్వం దెబ్బతీసింది




**హైదరాబాద్, ఆగస్టు26 :** కేసీఆర్ పాలన ప్రజల కేంద్రంగా సాగితే.. రేవంత్ పాలన భూముల కేంద్రంగా నడుస్తోందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను రేవంత్ ప్రభుత్వం దెబ్బతీసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు (బుధవారం) హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో బీఆర్ఎస్ నేతలతో హరీశ్‌రావు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై గులాబీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు.. ఎక్కడ భూమి కనిపిస్తే అక్కడ అమ్మేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ భూములన్నీ అమ్ముకుంటూ భావి తరాలకు జాగా లేకుండా చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రజల ఆస్తులనేమో 22-ఏ నిషేధిత జాబితాలోకి.. ప్రభుత్వ భూములనేమో రేవంత్ సోదరుల చేతుల్లోకి నెడుతున్నారని ఆక్షేపించారు. లక్షల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కొని పారిశ్రామికవేత్తలకు కమీషన్లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఎప్పుడు హైడ్రా వస్తుందో.. ఎప్పుడు 22-ఏ కింద భూమి లాక్కుంటారోనని ప్రజలు భయపడుతున్నారని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా కోటి ఎకరాలను, హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను రేవంత్ ప్రభుత్వం 22-ఏలో చేర్చిందని హరీశ్‌రావు మండిపడ్డారు. చుట్టూ తిప్పుతూ 30 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

### మా కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో

# మాకు సంబంధం లేదు



**హైదరాబాద్, ఆగస్టు 26:** తాము కాంగ్రెస్ పార్టీని ఎట్టి పరిస్థితుల్లో వీడేది లేదని కాంగ్రెస్? నేత, మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి స్పష్టం చేశారు. తమ కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ప్రజాభవన్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌లతో కొండా మురళి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సమావేశం అయ్యారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకపై తమకు విశ్వాసం ఉందన్న కొండా మురళి కమిటీ నిర్ణయం వెలువడే వరకు ఏమీ మాట్లాడనని కొండా మురళి తెలిపారు.సుస్మిత ప్లాన్-బి ఏమిటో తెలియదు : ప్రజా భవన్?లో జరిగిన భేటీలో కొండా సురేఖ అంశం, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించలేదని తెలిపారు. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని, ఆమె ప్లాన్-ఎ ప్రకారం వ్యాఖ్యలు చేసిందని, ప్లాన్-బి ఏమిటో తనకు తెలియదన్నారు. మంత్రి సురేఖ మంగళవారం వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారని, నేడు కూడా మరో కార్యక్రమానికి హాజరయ్యారని గుర్తు చేశారు. క్రమశిక్షణ కమిటీ నిర్ణయం వెలువడే వరకు ఏమీ మాట్లాడనని వెల్లడించారు.”ఇవాల్టికి వరంగల్ కూడా పోలేదు. కాంగ్రెస్?ను వీడేది లేదు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అంటే నాకు అభిమానం. సుస్మిత నా బిడ్డ. నాకు ఉన్నది ఒక్కతే బిడ్డ. భట్టితో యోగ క్షేమాలు మాట్లాడుకున్నాం. వివాదానికి నాకు సంబంధం లేదు. వివాదం నా బిడ్డది. వివాదంపై నేను మాట్లాడను. నా బిడ్డ ప్లాన్ ఏ లో మాట్లాడింది. ప్లాన్ బి లో ఏముంది అనేది నాకు తెలియదు.

### ధరణితోనే అనేక భూ సమస్యలు..

# గత ప్రభుత్వంపై వీహెచ్ ఫైర్

**హైదరాబాద్, ఆగస్టు 26:** గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రభుత్వ సలహాదారుడు వి.హనుమంతరావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. (బుధవారం) గాంధీభవన్‌లో ప్రజలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో వీహెచ్ పాల్గొన్నారు. ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రగతి భవన్‌ను కట్టి ప్రజల సమస్య లను చెప్పుకోవడానికి అవకాశాలు ఇవ్వలేదని విమర్శించా రు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చి ప్రజా సమస్యల పరిష్కార కేంద్రంగా మార్చారని తెలిపారు. గాంధీభవన్ కూడా ప్రజల సమస్యల పరిష్కార వేదిక అయ్యేలా ముఖాముఖీ కార్యక్రమం చేపట్టారని చెప్పారు. ముఖాముఖి కార్యక్రమంలో.. భూములకు సంబంధించిన సమస్యలే ఎక్కువగా తన దృష్టికి వచ్చినట్లు వీహెచ్ తెలిపారు. పటేల్ పట్వారి విధానం వల్ల భూ సమస్యలు తక్కువగా ఉండేవన్నారు. గత



ప్రభుత్వం.. ధరణితో పాటు అనేక సమస్యలు తీసుకొచ్చిందని వ్యాఖ్యానిం చారు. నాడు ఇందిరా గాంధీ పంచిన భూములను మళ్లీ భూస్వాములు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని తెలిపారు. రిజి స్ట్రేషన్ ఆఫీసులో తప్పిదాలు జరుగుతున్నా యని.. రెవెన్యూ శాఖ మంత్రి పటిష్ట చర్యలు తీసుకోవాలనివి.హనుమంతరావు సూచించారు.

గురువారం,
ఆగస్టు 27 2026

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక



# పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

● సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్య రమేష్





**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** కొత్తగూడెం పట్టణ పరిధిలోని బూడిదగడ్డ ఏరియాలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ అన్నారు. బుధవారం బూడిదిగడ్డ ఉన్నత పాఠశాలలో సిపిఎం ప్రతినిధులు సమస్యలపైసర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు బాత్రూమ్స్ టాయిలెట్స్ సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లే గ్రౌండ్ ఉన్నప్పటికీ వర్షాకాలంలో వరద నీరు నిలవడం వల్ల ఆడుకోలేని స్థితి ఏర్పడిందని అన్నారు. మూత్రశాలల వద్ద బయటికి పోతున్న నీరు వల్ల దుర్గంధంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిత్యం పాఠశాల అధ్యాపకులకు ప్రజలకు ఘర్షణలు అవుతున్నాయని ఈ సర్వేలో వాస్తవాలు బయట పడ్డాయి అన్నారు. పేద విద్యార్థులు కష్టపడి చదువుతున్న సమయంలో ఇటువంటి సమస్యల సుడిగుండంలో ఎలా చదువుకుంటున్నారని అర్థంకాని పరిస్థితి నెలకొని ఉందన్నారు. ప్రజాప్రతినిధులు స్థానిక కార్పొరేటర్ దృష్టికి మరి అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందన ఉండటం లేదని సర్వేలో వాస్తవాలు బయటికి వచ్చాయని రమేష్ తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు వేసిన ఓట్లతో గెలిచిన పాలకవర్గాలు ప్రజాప్రతి నిధులు విద్యార్థుల భవిష్యత్తును కూడా దృష్టిలో పెట్టుకొని వారి ఆరోగ్యాలు చదువు నడవడిక కూడా అభివృద్ధి పదంలో నడిపించాల్సిన గురు తల బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని రమేష్ అన్నారు. మూత్రశాలలు బాత్రూమ్స్ వల్ల వస్తున్న దుర్గంధం బయట సరైనటువంటి డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల నిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆ దుర్గంధంతో ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి బూడదగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెంటనే నిధులు కేటాయించి సౌకర్యాలను మెరుగు పరచాలని సీపీఎం ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. ఇదే పద్ధతిలో విద్యార్థుల పట్ల ప్రభుత్వ పాఠశాల పట్ల నిర్లక్ష్యం వాయిస్తే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను విద్యార్థుల తల్లిదండ్రులను సమీకరించి పోరాటాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మాడుగుల ప్రభాకర్, రాజ్ కుమార్, స్వచ్ఛ మిత్రా నాయకుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు

● బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు



**హనుమకొండ, విశాలజ్యోతి:** జన గణన లో భాగంగా జాతి ఆదారిత కుల గణన చేపట్టాలని, జనగణన ప్రశ్నల జాబితాలో ఓబిసి కాలమ్ ని కూడా చర్చాలని లోక్ సభ లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ రాజ్యసభ లో ప్రతిపక్ష నాయకుడు మల్లి కార్జున కర్గే ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లేఖ రాయటాన్ని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు స్వాగతించారు. 2027 జనగణన లో భాగంగా ఇతర వెనుకబడిన తరగతులను కూడా లెక్కిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం జన గణన ప్రశ్నావళిలో ఎస్సీ ఎస్టీలకు గతంలో లాగానే ప్రత్యేక కాలమ్ పొందుపరిచి ఓ బీసీలను ఓపెన్ ఫార్మాట్ ద్వారా లెక్కించాలని నిర్ణయించడం వలన ఓబీసీలకు అన్యాయం జరుగుతుంది కాబట్టి ఓబీసీల గణనకి ఓపెన్ ఫార్మేట్ ఓపెన్ డిక్లరేషన్ కాకుండా ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు. 40 ప్రశ్నలతో ఏర్పాటు చేసిన జనాభా లెక్కల ప్రశ్నావళిని రద్దుచేసి రాజకీయ పక్షాలు నిపుణులు ఓబీసీ నాయకులతో చర్చించి కొత్త ప్రశ్నావళిని రూపొందించాలని డిమాండ్ చేసినారు. కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ కులగణన చేపట్టే వరకు కేంద్ర ప్రభుత్వం పై వివిధ రూపాలలో ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేసినారు.

# కోడెల సంరక్షణలో నిర్లక్ష్యానికి తావులేదు

● గోశాలను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, విశాలజ్యోతి:** వేములవాడ రాజన్న ఆలయానికి భక్తులు సమర్పించే కోడెలు, ఆవుల సంరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు స్పష్టం చేశారు. ఇటీవల గోశాలలో ఐదు కోడెలు మృతి చెందిన ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించామని, మానవ తప్పిదం లేదా అధికారుల నిర్లక్ష్యం ఉన్నట్లు తేలితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొత్తగా వచ్చే కోడెలను 15 రోజుల పాటు క్వారంటైన్‌లో ఉంచి, వయసు ఆధారంగా గ్రేడింగ్ చేయడంతో పాటు చిన్న, పెద్ద కోడెలను వేర్వేరుగా సంరక్షించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో పరిశుభ్రత, పశుగ్రాసం, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వేములవాడలో ఆధునిక సౌకర్యాలతో నూతన గోశాల నిర్మాణానికి 40 ఎకరాల స్థలం సేకరించి, క్యాబినెట్ ఆమోదం పొందినట్లు తెలిపారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించి నూతన గోశాలను అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు.
భక్తుల విశ్వాసం, మనోభావాలను గౌరవిస్తూ రాజన్నకు సమర్పి ంచే ప్రతి కోడెను బాధ్యతగా సంరక్షించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# పల్లెలకు ప్రత్యేక ప్రొఫైల్

**ఆసిఫాబాద్:** పల్లెల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేకదృష్టి సారించింది. మూడేళ్ల కాలపరిమితితో గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం అవసరమైన డేటా సేకరణ ప్రక్రియ ప్రారంభించింది. ఇప్పటికే ఒక ప్రత్యేకఫార్మాట్ అందజేశారు. ఇటీవల పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చేపట్టాల్సిన చర్యలపై జిల్లా పంచాయతీ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కేంద్ర, రాష్ట్రాల బడ్జెట్ మాదిరిగా పంచాయతీ స్థాయిలో అదేవిధానం అమలుకు శ్రీకారం చుట్టారు. ఇందుకోసం తెలంగాణ గ్రామపంచాయతీ సమగ్రఅభివృద్ధి ప్రణాళిక(జీపీడీపీ) కింద ప్రతీ గ్రామానికి ప్రత్యేక ప్రొఫైల్ తయారు చేస్తున్నారు. పంచాయతీలలో చేయాల్సిన అభివృద్ధిపనులు, ముందస్తు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. విద్య, వైద్య, అటవీ, రెవెన్యూ, పౌరసరఫరాలు, డీఆర్డీఏతో పాటు 17శాఖలతో సమావేశాలు నిర్వహించి, పల్లెల అవసరాలు తెలుసుకోనున్నారు. తద్వారా జిల్లాలోని 15మండలాల పరిధిలో 335గ్రామపంచాయతీలకు లబ్ధి చేకూరనుంది. గ్రామసభలు నిర్వహించి మండలాల వారీగా పనుల ప్రతిపాదనలు సిద్ధం చేసేం దుకు కార్యాచరణ చేపడుతున్నారు. విలేజ్ ప్రొఫైల్ తయారైతే ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టే అవకాశం ఉంది. గ్రామ జనాభాకు అనుగుణంగా రోడ్లు, తాగునీరు, విద్య, వైద్య తదితర మౌలి కవసతుల సదుపాయాలు మెరుగుపడనున్నాయి.

# జిల్లా బాడ్మింటన్ సబ్ జూనియర్ ఎంపిక పోటీలు



**కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా, విశాలజ్యోతి:** కొమరం భీమ్ఆసిఫాబాద్ జిల్లా లో సోషల్ వెల్ఫేర్ హై స్కూల్ లో జరిగిన అంతర్ జిల్లాల బాల్ బాడ్మింటన్ లో బాలురు16, బాలికల16ల ను ఎంపికచెయ్యడం జరిగింది. అందులో భాగంగా గురువారం గోలేటి సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో సాయంత్రం 6 గంటలకు ఫైనల్ సెలక్షన్ చేసి అందులో నుండి 10మంది బాలురు, 10మంది బాలికలు ఎంపిక చేసి 28 నుండి 30వరకు మెదక్ జిల్లా లో బి ఎచ్. ఎల్.లోజరుగే తెలంగాణ రాష్ట్ర స్థాయిలో అంతర్ జిల్లా ల బాల్ బ్యాడ్మింటన్ పోటీలో పాల్గొంటారు అని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి ఏస్. తిరుపతి తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లా బాల్ బాడ్మింటన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, ఒలంపిక్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ నారాయణ రెడ్డి పాల్గొంటారు. జులై నెల మహబూబ్ నగర్ జిల్లా, వనపర్తి లో జరిగిన సీనియర్ బాల్ బ్యాట్మెంటన్ మహిళా విభాగం లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ మహిళలు రజత పథకం సాధించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథుల చేతులకు మీదుగా సన్మానం చేయడం జరుగుతుంది. గోలేటి గ్రామం నుండి అంతర్జాతీయ స్థాయిలో బాల్ బ్యాట్మెంటన్ క్రీడలో గోలేటి కి చెందిన ఆత్రం స్వప్న అంతర్జాతీయ స్థాయిలో 2018 శ్రీలంక, హైదరాబాద్, కుకట్ పల్లి గ్రౌండ్ లో రమ్య గోల్డ్ మెడల్ సాధించింది. ఈఅమ్మాయికి పోస్టల్ విభాగం ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్ ప్రభుత్వ కొలువు సాధించిన సందర్భంగా, సాయంత్రం ముఖ్య అతిథుల చేతుల మీదుగా సన్మాన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సార్ప్ స్టార్ బా ల్ బ్యాడ్మింటన్ సభ్యులు అలాగే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ సభ్యులు పాల్గొంటారాని తెలిపారు

# అధికారులు సిబ్బందిని అభినందించిన సీపీ



**హనుమకొండ, విశాలజ్యోతి:** హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో క్యాటరింగ్ కాంట్రాక్టర్ పేరుతో హాస్టల్ యజమానులను మోసం చేసి లక్షల రూపాయలను కాజేసిన నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన హన్మకొండ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, ఏఏఓ సల్మాన్ పాషా, కానిస్టేబుళు కిరణ్ కుమార్, రమణకుమార్, రవి, మహిళా కానిస్టేబుల్ కారుణ్య, హోంగార్డ్ రవిని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్., సీపీ కార్యాలయంలో అభినందించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి శాఖాపరమైన గుర్తింపు ఉంటుందని సీపీ తెలిపారు.
ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత, హన్మకొండ ఏసీపీ నర్సింహారావు పాల్గొన్నారు.

# ప్రపంచ జానపద దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, విశాలజ్యోతి:** భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన ప్రపంచ జానపద దినోత్సవ వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, జానపద కళలు పల్లెల్లోని సమస్యలను ప్రజలకు తెలియజేయ డంతో పాటు ఆనందాన్ని, చైతన్యాన్ని కలిగిస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం జానపద, సాంస్కృతిక కళాకారుల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. నిరుపేద జానపద కళాకారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందించేందుకు కృషి చేస్తామని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కళాకారు లకు ముందుగా అందేలా తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి కళాకారుల పట్ల ఎంతో గౌరవం, ప్రేమ ఉన్నాయని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.
కళాకారులకు అవసరమైన రాయితీలు, సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జానపద కళాకారులు, ప్రజాప్రతినిధులు, జిల్లా పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు, మం డల మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కార్మిక సమస్యలపై వినతిపత్రం




● హెచ్ ఎం ఎస్ వైస్ ప్రెసిడెంట్ పతెం రాజబాబు

**కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా, విశాలజ్యోతి:** బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి సి హెచ్ పి అధికారిఎం . కోటయ్యకు హెచ్ ఎం ఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పతెం రాజాబాబు, సిహెచ్.పి.పిట్.సెక్రటరీ ఎండి ఆరిఫ్ ఉద్దీన్ ఆధ్వర్యంలోసి హెచ్ పి లో నెలకొన్న కార్మిక సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ నాయకులు మాట్లాడుతూ.గోలేటి.సి హెచ్ పి.లో పదవీ విరమణ చేసిన కార్మికుల స్థానాల్లో కొత్త నియామకాలు చేపట్టకపోవడంతో సిబ్బంది కొరత ఏర్పడిందని, ఐ ఈ డి నిబంధనల ప్రకారం అవసరమైన టెక్నీషియన్లు, సూపర్వైజర్లు, క్లర్కులు, సిబ్బందిని నియమించాలలని, యాజ మాన్యం గోలేటి సి హెచ్ పి లో ఐఈడి ప్రకారం పూర్తి మ్యాన్‌పవర్‌ను వెంటనే నియమించి, కార్మికులకు న్యాయమైన సెలవులు మంజూరు చేసి, సురక్షితమైన పని వాతావరణం కల్పించాలని, హెచ్ఎంఎస్ యూనియన్ తరపున డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు.
ఈకార్య క్రమంలో ఏరియా ఆర్గనేజర్ ఎంబడి. ప్రశాంత్, కార్యకర్తలు రాజేష్, జి.బాలేష్ మరియు ఇతర కార్మికులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ప్రభుత్వ విప్



**పెద్దపల్లి జిల్లా, విశాలజ్యోతి:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం మడక గ్రామంలో మరియు ఎలిగేడు మండలం లాలపల్లి, ధూళికట్ట గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.5 లక్షల నిధుల మంజూరుతో నూతనంగా నిర్మాణం చేపట్టిన "ఇందిరమ్మ ఇండ్లను" బుధవారం రోజున స్థానిక నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు గారు ప్రారంభించారు. అనంతరం పెద్దపల్లి నియోజకవర్గంలో బుధవారం రోజున పలు వివాహ శుభాకార్యాలల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్లు మరియు సింగిల్ విండో చైర్మన్లు, మండల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారు లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలి

**చింతలమానేపల్లి/కౌటాల:** కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని డీసీసీ అధ్యక్షు రాలు ఆత్రం సుగుణ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండేవిఠల్‌తో కలిసి చింతలమానేపల్లి, కౌటాలలో కాంగ్రెస్‌పార్టీ మండల సర్వసభ్య సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంఘటన్ సృజన్ అభియాన్‌లో భాగంగా మండలకమిటీ ఎన్నికకు దరఖాసు_లను స్వీకరిస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త తన వంతుగా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్సీ దండేవిఠల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతిఇంటింటా అవగా హన పర్చాల్సిన బాధ్యత ప్రతికార్యకర్తపై ఉందన్నారు. ఆయా కార్యక్ర మాల్లో మార్కెట్‌కమిటీ చైర్మన్ సుద్దాల దేవయ్య, మాజీజడ్పీచైర్మన్ సిడాం గణపతి, మండల అధ్యక్షుడు దుబ్బుల నానాయ్య, వెంకయ్య, బండి మహేష్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఎన్నిక



**విశాలజ్యోతి ( దంతాలపల్లి)** మాలమహానాడు మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జిగా దంతాల పల్లి మండల పరిధిలోని రేపోణి గ్రామం నుండి కొప్పుల శ్రీనివాస్ నియమించారు. ఈ సందర్భంగా కొప్పుల శ్రీనివాసు మాట్లాడుతూ మాల మహానాడు నియమ నిబంధనలకు లోబడి పని చేస్తానన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు పివి రావు వారి వారి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానన్నారు.

# సెలూన్ నూతన బ్రాంచ్ ను ప్రారంభించిన ఎంపీ కావ్య

**హనుమకొండ, విశాలజ్యోతి:** హనుమకొండ బాలసముద్రంలోని ఏబీసీ ఫ్యామిలీ సెలూన్ నూతన బ్రాంచ్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సెలూన్‌ను సందర్శించిన ఎంపీ డా. కడియం కావ్య గారు నిర్వాహకులు ప్రవీణ్, ప్రశాంత్‌లను అభినందించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య గారు మీడియాతో మాట్లాడుతూ, నూతనంగా ప్రారంభమైన ఏబీసీ ఫ్యామిలీ సెలూన్ ద్వారా ప్రజలకు నాణ్యమైన సౌందర్య, వ్యక్తిగత సంరక్షణ సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని ఎంపీ పేర్కొన్నారు. ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఈ బ్రాంచ్ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. స్థానికంగా నూతన వ్యాపారాలను ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు తెలిపారు.



ఏబీసీ ఫ్యామిలీ సెలూన్ నిర్వాహకులు ప్రవీణ్, ప్రశాంత్ మరింత అభివృద్ధి సాధించాలని ఎంపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెలూన్ సిబ్బంది, నిర్వాహకుల కుటుంబ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# బరువు తగ్గేందుకు తాయ్ చీ వాకింగ్ సహాయం చేస్తుందా నిపుణులు ఏమంటున్నారు

బరువు తగ్గేందుకు వ్యాయామం చేయాలనుకునే వారికి తాయ్ చీ వాకింగ్ ఒక సులభమైన, తక్కువ ప్రభావం కలిగించే వ్యాయామంగా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా కీళ్లపై ఎక్కువ ఒత్తిడి లేకుండా శరీరాన్ని చురుకుగా ఉంచుకోవాలనుకునే వారికి ఇది ఉపయోగకరంగా ఉంటుంది. అయితే బరువు తగ్గడంలో మంచి ఫలితాలు కనిపించాలంటే తాయ్ చీ వాకింగ్‌ను క్రమం తప్పకుండా చేయడంతోపాటు ఆహారం, శారీరక శ్రమపై కూడా శ్రద్ధ పెట్టాలి. సాధారణ వాకింగ్‌తో పోలిస్తే తాయ్ చీ వాకింగ్ కాస్త భిన్నంగా ఉంటుంది. ఇందులో నెమ్మదిగా, అవగాహనతో అడుగులు వేస్తూ శరీర బరువును ఒక కాలు నుంచి మరో కాలుకు మార్చడం, శరీర భంగిమను సరిగా ఉంచుకోవడం, సమతుల్యతపై దృష్టి పెట్టడం వంటి అంశాలు ఉంటాయి. నడుస్తున్న సమయంలో శ్వాసపై, శరీర కదలికలపై ఏకాగ్రత పెట్టడం వల్ల ఇది శరీరం, మనసు రెండింటినీ కలిపి పనిచేయించే వ్యాయామంగా మారుతుంది.

**నెమ్మదిగా కదలాలి..**

తాయ్ చీ వాకింగ్‌లో గురుత్వాకర్షణ కేంద్రాన్ని కొంత తక్కువగా ఉంచుతూ నెమ్మదిగా కదలడం ముఖ్యమైన అంశం. బయట మాత్రమే కాకుండా ఇంట్లో కూడా దీనిని సాధన చేయవచ్చు. కీళ్లపై తక్కువ ఒత్తిడి పడటం వల్ల వృద్ధులు, ప్రారంభ దశలో వ్యాయామం మొదలుపెట్టేవారు, కదలికలు పరిమితంగా ఉన్నవారికి ఇది సులభమైన ఎంపికగా ఉంటుంది. తాయ్ చీ వాకింగ్ కేవలం నెమ్మదిగా నడవడం మాత్రమే కాదు. ప్రతి అడుగును నియంత్రిస్తూ శరీర సమతుల్యత, కదలికల నియంత్రణ, భంగిమను మెరుగుపరుచుకోవడంపై దృష్టి పెడుతుంది. పరిశోధనల ప్రకారం తాయ్ చీ సాధన నడక లో స్థిరత్వాన్ని మెరుగుపరచడంతో పాటు మోటార్ కంట్రోల్‌ను పెంచి, ముఖ్యంగా వృద్ధుల్లో పడిపోయే ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ వ్యాయామంలో శారీరక కదలికలతోపాటు చైతన్యంతో కూడిన శ్వాస, మానసిక ఏకాగ్రత, శరీర కదలికలపై అవగాహన వంటి అంశాలు ఉంటాయి. అందుకే దీనిని శరీరం, మనసు రెండింటినీ ప్రభావితం చేసే వ్యాయామంగా పరిగణిస్తారు. శరీరాన్ని ఫిట్‌గా ఉంచడంతోపాటు ఒత్తిడిని తగ్గించడంలో కూడా ఇది సహాయపడుతుంది.

**బరువును తగ్గిస్తుందా..**

తాయ్ చీ వాకింగ్ బరువు తగ్గడంలో కూడా కొంత ఉపయోగపడుతుంది.

అందుబాటులో ఉన్న పరిశోధనల ప్రకారం సరైన పద్ధతిలో తాయ్ చీ సాధన చేయడం వల్ల శరీర బరువు, కొవ్వు పరిమాణం, నడుము చుట్టుకొలతలో తగ్గుదల కనిపిస్తుంది. అయితే తాయ్ చీ ఒక్క టే వేగంగా బరువు తగ్గించే మార్గం అని భావించకూడదు.

# డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి




● సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు

**భద్రాద్రి, కొత్తగూడెం(విశాల జ్యోతి):** పాత కొత్తగూడెం పరిధిలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు డిమాండ్ చేశారు. సిపిఎం పాత కొత్తగూడెం శాఖ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలను బుధవారం అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా లిక్కి బాలరాజు మాట్లాడుతూ ప్రధానంగా పాత కొత్తగూడెం పరిధిలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని డ్రైనేజీలు సక్రమంగా తీయకపోవడం వలన చెత్త మురుగునీరు పేరుకుపోయి దోమలు విపరీతంగా వస్తున్నాయని తెలిపారు. దోమ కాటు వలన ప్రజలకు మలేరియా డెంగ్యూ జ్వరాలు వచ్చే అవకాశం ఉందని అందుకని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని డ్రైనేజీలు శుభ్రం చేయించాలని డిమాండ్ చేశారు.

కిన్నెరసాని మంచినీరు ప్రతిరోజు రాకపోవడం వలన మంచినీళ్లకు కూడా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మిషన్ భగీరథ నీళ్లు ప్రతిరోజు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోతులు వీధి కుక్కల బెడద వలన ప్రజలు ఇళ్లలోంచి బయ టికి రావడానికి భయప డుతున్నారని అందు కని కోతులు వీధి కుక్కలను పట్టించి ప్రజ లను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు మంద నాగకృష్ణ నాయకులు ఎస్కే సాహిబి కల్లాకుల సంపత్ తదిత రులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కీర్తి రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, విశాలజ్యోతి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరుకొత్తపల్లి మండలంలో నిమ్మల రజిత, సాంబయ్య దంపతుల పుత్రిక ప్రత్యూష, శ్రీకాంత్ ముదిరాజ్‌ల వివాహ మహోత్సవానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి గారు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండిన వైవాహిక జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ గారు, వంగటి రాంబాబు గారు తదితరులు పాల్గొన్నారు.

# జీరో క్యాలరీలు అని చెప్పి కృత్రిమ స్వీటెనర్లను అధికంగా ఉపయోగిస్తున్నారా అయితే జాగ్రత్త



కృత్రిమ స్వీటెనర్లను చక్కెరకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలుగా చాలామంది భావిస్తుంటారు. ముఖ్యంగా బరువు తగ్గాలని కోరుకునే వారు, మధుమేహం లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవాలనుకునేవారు వీటిని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అయితే వీటిని దీర్ఘకాలం తీసుకోవడం వల్ల కలిగే ప్రభావాలపై తాజాగా నిర్వహించిన ఓ అధ్యయనం కొన్ని కీలక విషయాలను వెల్లడించింది. కృత్రిమ స్వీటెనర్ల వినియోగం టైప్-2 మధుమేహం, మెటబాలిక్ సింద్రోమ్ వంటి సమస్యల ముప్పుతో సంబంధం కలిగి ఉంటుందని పరిశోధన సూచించింది. ఫ్రాంటియర్స్ ఆఫ్ న్యూట్రిషన్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ మెటా-విశ్లేషణలో అమెరికా, యూరప్, జపాన్‌కు చెందిన సుమారు 7.2 లక్షల మంది పెద్దల సమాచారాన్ని పరిశీలించారు. ఇందులో ఆరు వేర్వేరు అధ్యయనాల నుంచి సేకరించిన డేటాను విశ్లేషించారు. ముఖ్యంగా కృత్రిమ స్వీటెనర్లను పదేళ్లకు పైగా తీసుకున్నవారిలో టైప్-2 మధుమేహం వచ్చే ప్రమాదం 31 శాతం అధికంగా ఉన్నట్లు అధ్యయనం గుర్తించింది.

**ఎలాంటి ప్రభావం పడుతుంది..**

కృత్రిమ స్వీటెనర్లను తక్కువ క్యాలరీలు కలిగిన చక్కెర ప్రత్యామ్నాయాలుగా ఉపయోగిస్తారు. ఇవి డైట్ డ్రింక్స్, షుగర్-ఫ్రీ పానీయాలు, ప్రాసెస్డ్ ఫుడ్స్, కొన్ని పాల ఉత్పత్తుల్లో కూడా ఉంటాయి. అందువల్ల తాము తీసుకునే ఆహారంలో కృత్రిమ స్వీటనర్లు ఉన్నాయా లేదా తెలుసుకోవడానికి ఉత్పత్తుల లేబుళ్లను పరిశీలించడం అవసరం. మధుమేహం లేదా రక్తంలో చక్కెర స్థాయిలకు సంబంధించిన సమస్యలు ఉన్నవారు చక్కెర వినియోగాన్ని తగ్గించేందుకు కృత్రిమ స్వీటెనర్లను ఎంచుకుంటారు. అయితే వీటిని ఎక్కువకాలం తీసుకోవడం వల్ల శరీరంలోని జీవక్రియపై ఎలాంటి ప్రభావం పడుతుందనే అంశంపై మరింత క్లినికల్ పరిశోధన అవసరమని నిపుణులు చెబుతున్నారు. కృత్రిమ స్వీటెనర్ల అధిక వినియోగం పేగుల్లోని సూక్ష్మజీవుల సమతుల్యతను ప్రభావితం చేస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. గట్ మైక్రోబయోమ్‌లో మార్పులు చోటుచేసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. శరీరంలోని సాధారణ జీవక్రియ ప్రక్రియలకు కూడా అంతరాయం కలిగే అవకాశం ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి.

**పేగుల్లోని బ్యాక్టీరియాపై..**

పేగుల్లోని మంచి బ్యాక్టీరియా వైవిధ్యం తగ్గడం వల్ల శరీరంలో స్వల్పస్థాయి వాపు లేదా ఇన్‌ఫ్లమేషన్ పెరుగుతుంది. ఇది దీర్ఘకాలం కొనసాగితే క్రానిక్ ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీసి మధుమేహం, మెటబాలిక్ సింద్రోమ్ వంటి జీవనశైలి సంబంధిత వ్యాధుల ముప్పును పెంచే అవకాశం ఉంటుంది. కృత్రిమ స్వీటెనర్లు ఆకలి, ఆహారం తీసుకోవాలనే కోరికను నియంత్రించే శరీర వ్యవస్థలపై కూడా ప్రభావం చూపిస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఆకలి, శక్తి వినియోగాన్ని నియంత్రించడంలో ఘ్రెలిన్, లెప్టిన్ వంటి హార్మోన్లు కీలక పాత్ర పోషిస్తాయి. వీటి సంకేతాల్లో మార్పులు ఆహార ఎంపికలు, ఆకలి స్థాయిలపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. మెటబాలిక్ సింద్రోమ్ అంటే శరీరంలోని సాధారణ జీవక్రియ పనితీరులో ఏర్పడే సమస్య. ఇందులో రక్తంలో చక్కెర స్థాయిలు, నడుము చుట్టుకొలత, కొలెస్ట్రాల్, రక్తపోటు వంటి అంశాలు ప్రభావితమవుతాయి. ఈ పరిస్థితి ఉన్నవారిలో టైప్-2 మధుమేహం, గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అయితే కృత్రిమ స్వీటెనర్లు నేరుగా మధుమేహానికి కారణ మవుతాయని ఈ అధ్యయనం నిరూపించ లేదు. పరిశోధనలో కృత్రిమ స్వీటెనర్ల విని యోగం, టైప్-2 మధుమేహం మధ్య సంబ ంధం ఉన్నట్లు మాత్రమే గుర్తించారు. పరిశీలనాత్మక అధ్యయనాలు కావడంతో ఇతర జీవనశైలి అంశాల ప్రభావం కూడా ఉండే అవకాశం ఉంటుంది. కాబట్టి కృత్రిమ స్వీటెనర్లు నేరుగా వ్యాధులకు కారణమవు తాయని నిర్ధారించడానికి మరింత పరిశోధన అవసరం.

**వీరు తీసుకోవద్దు..**

ముఖ్యంగా ప్రీడయాబెటిస్ ఉన్నవారు, ఊబకాయంతో బాధపడేవారు, మెటబాలిక్ సింద్రోమ్ ఉన్నవారు, రోజూ పెద్ద మొత్తంలో డైట్ డ్రింక్స్ తీసుకునేవారు కృత్రిమ స్వీటెనర్ల వినియోగంపై మరింత జాగ్రత్తగా ఉండాలి. చక్కెర వినియోగాన్ని తగ్గించేందుకు కృత్రిమ స్వీటెనర్లపై పూర్తిగా ఆధారపడకుండా సహజమైన మార్గాలను ప్రయత్నించవచ్చు. పండ్లను పూర్తిగా తీసుకోవడం, రుచికోసం దాల్చిన చెక్కను ఉపయోగించడం, చక్కెర లేని పెరుగు తీసుకోవడం, రోజువారీ ఆహారంలో చక్కెర పరిమాణాన్ని క్రమంగా తగ్గించడం, చక్కెర కలిపిన పానీయాలకు బదులుగా నీటిని తీసుకోవడం వంటి మార్గాలు ఉపయోగకరంగా ఉంటాయి. ఖర్జూరాలను కూడా పరిమితంగా తీసుకోవచ్చు. స్టీవియాను కూడా ప్రత్యామ్నాయంగా ఉపయోగించవచ్చు. చక్కెరకు ప్రత్యామ్నాయంగా కృత్రిమ స్వీటెనర్లను ఉపయోగించడం వల్ల క్యాలరీలు తగ్గే ప్రయోజనం ఉన్నప్పటికీ, వాటిని అధికంగా లేదా దీర్ఘకాలం తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రభావాలపై మరింత అవగాహన అవసరం. ముఖ్యంగా మధుమేహం లేదా జీవక్రియ సంబంధిత సమస్యలు ఉన్న వారు తమ ఆహారంలో కృత్రిమ స్వీటెనర్ల పరిమాణాన్ని నియంత్రించుకోవడం మంచిది.

# పెరుగుతున్న ఉష్ణోగ్రతలు వృద్ధులపై ప్రభావం

# భవిష్యత్తులో తట్టుకోలేని స్థితికి

వాతావరణ మార్పుల కారణంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు వృద్ధుల ఆరోగ్యంపై చూపించే ప్రభావం ఇప్పటివరకు అంచనా వేసిన దానికంటే చాలా ఎక్కువగా ఉంటుందని తాజా అధ్యయనం హెచ్చరిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో తీవ్రమైన వేడి పరిస్థితులు వారి ఆరోగ్యానికి మరింత పెద్ద ముప్పుగా మారే అవకాశం ఉందని పరిశోధకులు చెబుతున్నారు. అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకుల నేతృత్వంలో ఈ అధ్యయనం జరిగింది. వాతావరణ మార్పుల కారణంగా భవిష్యత్తులో ఎంత తరచూ ఉష్ణోగ్రతలు వృద్ధుల శరీరం తట్టుకోలేని స్థాయికి చేరుకోవచ్చో అంచనా వేయడానికి పరిశోధకులు ప్రయత్నించారు. ఈ పరిశోధన ది లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ లో ప్రచురితమైంది. ఇప్పటివరకు తీవ్రమైన వేడి మనుషుల శరీరంపై చూపే ప్రభావాన్ని అంచనా వేయడానికి వెట్-బల్బ్ టెంపరేచర్ అనే కొలమానాన్ని ఎక్కువగా ఉపయోగించారు. ఇందులో ఉష్ణోగ్రతతో పాటు గాలిలోని తేమను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. అయితే గతంలో జరిగిన కొన్ని పరిశోధనలు ప్రధానంగా యువకులు, ఆరోగ్యంగా ఉన్న పెద్దలపై నిర్వహించిన ప్రయోగాల ఆధారంగా ఉన్నాయి. అందువల్ల వృద్ధులపై వేడి చూపే అధిక ప్రభావం అందులో పూర్తిగా ప్రతిబింబించలేదని తాజా అధ్యయనం పేర్కొంది.

**రాను రాను వేడిని తట్టుకోలేరు..**

వయసు పెరిగే కొద్దీ శరీరం వేడిని తట్టుకునే సామర్థ్యం తగ్గుతుంది. వృద్ధులు తక్కువగా చెమట పట్టడం, గుండె పనితీరు బలహీనంగా ఉండటం, ఇప్పటికే కొన్ని ఆరోగ్య సమస్యలు ఉండటం వంటి కారణాల వల్ల తీవ్రమైన వేడికి మరింత సున్నితంగా మారుతారు.



ఈ అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా వేడి ప్రమాదాన్ని అంచనా వేస్తే వృద్ధులపై ఉన్న అసలు ముప్పు తక్కువగా కనిపించే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో అమెరికాలో 60 ఏళ్లు పైబడిన వ్యక్తులు అధిక ఉష్ణోగ్రతలు, తేమను ఎంతవరకు తట్టుకోగలరో పరిశీలించిన కొత్త వెట్-బల్బ్ ప్రయోగాల డేటాను పరిశోధకులు ఉపయోగించారు. ప్రపంచ జనాభాలో వృద్ధుల సంఖ్య పెరుగుతున్న పరిస్థితిని కూడా పరిగణనలోకి తీసుకుని, 2100 నాటికి వివిధ స్థాయిల్లో భూతాపం పెరిగితే మూడు వేర్వేరు వయసు సమూహాలపై వేడి ఎలాంటి ప్రభావం చూపుతుందో నమూనాల ద్వారా అంచనా వేశారు. గతంలో భావించిన దానికంటే ఎక్కువ ప్రాంతాల్లో, ఎక్కువ కాలం పాటు వృద్ధులు శరీరం తట్టుకోలేని వేడిని ఎదుర్కొనే అవకాశం ఉందని అధ్యయనం తేల్చింది. ప్రపంచ ఉష్ణోగ్రతలు పారిశ్రామికీకరణకు ముందు స్థాయిలతో పోలిస్తే 1.5 డిగ్రీల సెల్సియస్ పెరిగితే, ప్రపంచవ్యాప్తంగా 60 ఏళ్లు పైబడిన వారిలో సుమారు 22 శాతం మంది ప్రతి సంవత్సరం కనీసం ఒక నెల పాటు ప్రమాదకరమైన వేడిని ఎదుర్కొనే అవకాశం ఉందని పరిశోధకులు అంచనా వేశారు.

**3 డిగ్రీల సెల్సియస్ పెరిగితే..**

భూతాపం ప్రతి అదనపు ఒక డిగ్రీ సెల్సియస్ పెరిగే కొద్దీ, మరో బిలియన్ మంది ప్రజలు తమ శరీరం తట్టుకోలేని వేడి, తేమను దాదాపు మరో నెల పాటు ఎదుర్కోవాల్సి వస్తుందని అధ్యయనం పేర్కొంది. ప్రపంచ ఉష్ణోగ్రతలు 3 డిగ్రీల సెల్సియస్ పెరిగితే పరిస్థితి మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా దక్షిణాసియా, గల్ఫ్ ప్రాంతాల్లోని వృద్ధులు సంవత్సరంలో వరుసగా మూడు నెలల పాటు పగలు, రాత్రి ప్రమాదకరమైన వేడి పరిస్థితులను ఎదుర్కొనే అవకాశం ఉందని అధ్యయనం అంచనా వేసింది. పేదరికం ఎక్కువగా ఉండి, శరీరాన్ని చల్లగా ఉంచుకునేందుకు అవసరమైన సౌకర్యాలు పరిమితంగా ఉన్న దేశాలు ఈ ముప్పును ఎక్కువగా ఎదుర్కొనే అవకాశం ఉంది. భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, మయన్మార్, నైజర్ వంటి దేశాలను తీవ్రమైన వేడి ప్రభావానికి అధికంగా గురయ్యే దేశాలుగా అధ్యయనం పేర్కొంది. తట్టుకోలేని స్థాయిలో వేడి పెరగడం వల్ల భవిష్యత్తులో ప్రజలు తమ ప్రాంతాలను విడిచి వెళ్లాల్సిన పరిస్థితులు కూడా ఏర్పడతాయని పరిశోధకులు హెచ్చరించారు. ఇది దేశాల అంతర్గత వలసలతో పాటు సరిహద్దులు దాటి జరిగే వాతావరణ వలసలను పెంచి, ప్రభుత్వాలు, మానవతా సంస్థలకు కొత్త సవాళ్లను తీసుకువస్తుందని తెలిపారు.

**పరిశోధకుల సూచనలు..**

ఈ ప్రమాదాలను తగ్గించేందుకు భూతాపాన్ని పెంచుతున్న గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలను ప్రపంచ దేశాలు తగ్గించాలని పరిశోధకులు సూచించారు. అలాగే భవిష్యత్తులో రూపొందించే హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్‌లలో వృద్ధుల వంటి అత్యంత సున్నితమైన వర్గాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వేడి కారణంగా సంభవించే మరణాల్లో చాలావరకు ప్రజలు ఇంటి లోపల ఉన్నప్పుడే జరుగుతున్నాయని పరిశోధకులు పేర్కొన్నారు. అందువల్ల ఎయిర్ కండిషనింగ్‌తో పాటు ఇతర శీతలీకరణ సౌకర్యాలు అందరికీ, ముఖ్యంగా వృద్ధులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యమని వారు సూచించారు.

ఇప్పటికే యూరప్‌లో తీవ్రమైన వేడి తరంగాలు, అడవి మంటలు, కరువు వంటి పరిస్థితులు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. భవిష్యత్తులో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున, వృద్ధుల ఆరోగ్యాన్ని రక్షించేందుకు ముందు గానే తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఈ అధ్యయనం స్పష్టం చేస్తోంది.

PRGI No: TGBIL/25/A0946
సమగ్ర తెలుగు దినపత్రిక

# పురాతన ఆలయంలో గుప్త నిధుల కోసం తవ్వకాలు

**మాగనూరు :** సంగంబండ రిజర్వాయర్ ముంపునకు గురైన ఉజ్జెల్లి గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పురాతన ఆలయ ప్రాంగణంలో తవ్వకాలు చేపట్టి, అక్కడ ఉన్న శివలింగాన్ని సైతం పెకలించిన ఆనవాళ్లు కనిపించడంతో గ్రామస్తుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఉజ్జెల్లి గ్రామం రిజర్వాయర్ ముంపునకు గురై అనేక సంవత్సరాలుగా ఈ ప్రాంతం నిర్మానుష్యంగా మారడంతో కొందరు వ్యక్తులు తమకు అనుకూలంగా మార్చుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈనెల 3 తేదీన రాత్రి వేళల్లో గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టినట్లు గ్రామస్తులు ఆరోపించారు. ఆలయ పరిసరాల్లో మట్టి తొలగించడం, రాళ్లు చెల్లాచెదురుగా పడేయడం, పురాతన విగ్రహాలను కదిలించిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. గుప్త నిధుల పేరుతో పురాతన కట్టడాలను ధ్వంసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఉజ్జెల్లిలో జరిగిన తవ్వకాలపై రెవెన్యూ, పోలీసు, పురావస్తు శాఖ అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టి.

తవ్వకాలకు పాల్పడిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



# రంగు నీళ్లతో వీధి కుక్కలకు చెక్

## వేములవాడలో పట్టణ ప్రజల వింత ప్రయోగం



**వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోనిగాంధీ నగర్ వీధిలో ఏ ఇంటి ముందు చూసిన రంగు నీళ్ల డబ్బాలే కనిపిస్తున్నాయి. ఇదేమిటి అబ్బా అని అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తుండగా ప్రస్తుతం వీధి కుక్కలబాధ నుండి తప్పించుకునేందుకు రంగు నీళ్ల డబ్బాతో వినూత్న ప్రయత్నానికి దిగినట్లుగా తెలిసింది. అయితే వీధి కుక్కలు కాలనీలో విచ్చలవిడిగా తిరుగుతూ ఇంటి ముందున్న చిన్నారులను వృద్ధులను గాయపరచడమే కాకుండా ఇంట్లోకి చొచ్చుకు వస్తున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అయితే ఇంటి ముందు ఈ రంగు నీళ్ల డబ్బా పెట్టడంతో ఇంటి వైపు కుక్కలు రావడం లేదని ప్రస్తుతం ప్రశాంతంగా ఉంటున్నామని కాలనీవాసులు వెల్లడించారు. శునకాల బాధకు రంగు నీళ్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడగా ప్రతి ఇంటి ముందు రంగు నీళ్ల డబ్బా దర్శనం ఇస్తోంది.

# ఆంధ్ర మీడియా ఛానళ్లు మాకు సర్టిఫికేట్ ఇవ్వాల్సిన అవసరం లేదు

## కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ :** తెలంగాణలో నిజమైన, నిజాయితీ ఉద్యమకారులున్నరు. నిజాయితీకి నిలువుటద్దంలాగా ఉద్యమ సమయంలో పార్లమెంట్‌లో కొట్లాడిన అసలైన కాంగ్రెస్ నాయకులం. తమ లాంటి వ్యక్తులను కించపరిచే విధంగా కథనాలు రాస్తున్న ఏబీఎన్ , ఆంధ్రజ్యోతి పత్రికపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో మండి పడ్డారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తప్పుడు కథనాలు రాస్తే ఇకపై సహించబోమని హెచ్చరించారు. కొందరు వ్యక్తులకు మద్దతు తెలుపుతూ తనలాంటి వారిని బలహీనపరిచేందుకు ప్రయత్నిస్తున్న ఏబీఎన్ , ఆంధ్రా మీడియా తమకు అవసరం లేదని వెల్లడించారు. మీడియా ముసుగులో తెలంగాణలో తమలాంటి నిజాయితీగల రాజకీయ నాయకులని కించపరిచే విధంగా చేస్తున్న ఆంధ్ర మీడియా ఛానళ్ళకు వార్నింగ్ ఇస్తున్నానని అన్నారు. తెలంగాణ కోసం కొట్లాడి సాధించుకున్నాం. ఇంకా ఆంధ్రా మీడియా మీదా ఆధారపడి తెలంగాణ వ్యక్తులు ఎవరూ పనిచేయడం లేదని వెల్లడించారు. ఏబీఎన్ లాంటి 100 ఛానళ్లు, పేపర్లు పెట్టే శక్తి మాకు ఉంది . తాము అనుకుంటే ఇక్కడ ఏ ఛానల్ ఉండదు, ఏ పేపర్ ఉండదని హెచ్చరించారు. మీడియా అంటే, జర్నలిస్టులు అంటే గౌరవం ఉందని తమ గురించి ఏబీఎన్ లాంటి పత్రికలు కథనాలు రాసేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని రాయాలని రాధాకృష్ణకు సూచించారు. ఆంధ్ర మీడియా ఛానళ్లు తమకు సర్టిఫికేట్ ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.



# సుస్మితను ప్రశ్నించే హక్కు మాకు లేదు.

## ఆమెతో మాకేంటి సంబంధం కొండా మురళి



కొండా సుస్మిత తనకు నచ్చినట్లు ఉంటుంది. సీఎం రేవంత్ రెడ్డి అవినీతిపై చేసిన వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతం. మా బిడ్డ వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు అని కాంగ్రెస్ నాయకుడు కొండా మురళి అన్నారు. బుధవారం ఆయన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. మా బిడ్డకు స్వతంత్రంగా మాట్లాడే హక్కు ఉంది. ఆమె చిన్నపిల్ల కాదు.ఆమె మనోభావాలు ఆమెకు ఉంటాయన్నారు. క్రమశిక్షణ కమిటీకి చెప్పాల్సింది చెప్పాను. మంత్రి కొండా సురేఖ అందుబాటులో లేదు అనడం అవాస్తమన్నారు. మాకు గాంధీ కుటుంబంపై సంపూర్ణ విశ్వాసం ఉంది. నేను కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. అలాగే సుస్మిత వ్యాఖ్యలపై భట్టీతో చర్చించలేదు. ఓ బిల్లు విషయంలో డిప్యూటీ సీఎంను కలిశానని ఆయన పేర్కొన్నారు.

# ప్రతిపక్షాలను వేధించేందుకే ఎథిక్స్ కమిటీ వేముల ప్రశాంత్ రెడ్డి

**హైదరాబాద్:** మా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తనపై చర్చించి నిర్ణయం తీసుకునే ఎజెండా 29 నాటి మీటింగ్‌లో ఉంది. అసలు ఎథిక్స్ గురించి మాట్లాడే అర్హత సీఎం, మంత్రులకు ఉందాఅని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత అసెంబ్లీ సమావేశాల్లో పాడి కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని ఎథిక్స్ కమిటీకి నివేదిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని అన్నారు. రేవంత్ ఆ ప్రకటన చేసే టైమ్‌కు ఎథిక్స్ కమిటీ అనేదే లేదు. ఎథిక్స్ కమిటీ అనేది ప్రతిపక్ష సభ్యులపై చర్యలు తీసుకునేందుకు ఏర్పాటు చేశారా అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.ఆ రోజు పాడి కౌశిక్ రెడ్డి పక్కనే అసెంబ్లీలో ఉన్నాను. కడియం శ్రీహరిని ఉద్దేశించి మీది ఏ పార్టీ అని మాత్రమే కౌశిక్ రెడ్డి అన్నారు. కావాలనే కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని ఎథిక్స్ కమిటీకి నివేదించిన తీరును ఖండిస్తున్నాం అని అన్నారు. దానం నాగేందర్ శాసన సభలో సహచర సభ్యుడి తోలు తీస్తా, హైదరాబాద్‌లో ఎట్లా తిరుగుతారో చూస్తా అన్నాడు. కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్ కత్తుల కోలాటం చేస్తామని అన్నారు. అదేవిధంగా పొన్నం ప్రభాకర్, షాద్ నగర్ శంకరయ్య సభ్య సమాజం హర్షించతగని రీతిలో అసెంబ్లీ లో హావభావాలు ప్రదర్శించారు. వేముల వీరేశం కూడా అసెంబ్లీలో అనుచితంగా ప్రవర్తించారు. సీఎం రేవంత్ రెడ్డి బట్టలు ఊడదీసి కొడతా, బడివే, చెట్టుకు కట్టేసి కొడతా, జూబిలీ బస్‌స్టేషన్ లో బిచ్చమెత్తుకోవాలి అని సభ్యులనుద్దేశించి ఎన్నోసార్లు అసభ్యంగా మాట్లాడారు. సీఎం, కాంగ్రెస్ ఎమ్మల్యేల మాటలు ఎథిక్స్ కమిటీకి కనిపించలేదా అని మండిపడ్డారు.ముందుగా సీఎం రేవంత్ రెడ్డినే ఎథిక్స్ కమిటీ పిలిచి వివరణ కోరాలి. తర్వాతే కౌశిక్ రెడ్డిని విచారించాలి అని కోరారు. పాలక పక్షానికి ఓ న్యాయం ప్రతిపక్షానికి ఓ న్యాయమా.. ఎథిక్స్ కమిటీ పొలిటికల్ కమిటీగా మారకూడదు. మేం లేవనెత్తిన అంశాలన్నిటినీ ఎథిక్స్ కమిటీ కచ్చితంగా పరిశీలించాలి. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు ఉండవు కానీ ప్రతిపక్ష సభ్యులపై ఎథిక్స్ కమిటీతో చర్యలు తీసుకుంటారా అని దుయ్యబట్టారు. హై కోర్టు, సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసినా సీఎం తీరు మారడం లేదు.ఢిల్లీలో రాహుల్ గాంధీ రాజ్యాంగ రక్షణ అని తిరుగు తుంటే రేవంత్ రెడ్డి గల్లీలో రాజ్యాంగ భక్షణ చేస్తున్నారు విమర్శించారు. కాంగ్రెస్‌లో ఈ ద్వంద్వ ప్రమాణాలు ఎందుకు. ఎథిక్స్ గురిం చి మాట్లాడే అర్హత కాంగ్రెస్ కు ఉందా. అవినీతిపై రాజగోపాల్ రెడ్డి, చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలపై విచారణ కమిషన్ వేసే ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా. కొండా సుస్మిత రేవంత్ సోదరుడి షెల్ కంపెనీ గురించి మాట్లాడారు. దాని మీద ఏసీబీ విచారణ చేసే దమ్ము రేవంత్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు.చిన్నారెడ్డి మేఘారెడ్డి టిక్కెట్ కోసం లంచం ఇచ్చారని ఆరోపణలు చేశారు. అపుడు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డే ఉన్నారు. రేవంత్ రెడ్డి తన నిజాయితీని నిరూపించుకునేందుకు విచారణ కు సిద్ధం కావాలి. పీసీసీ అధ్యక్ష పదవి కోసం రేవంత్ రెడ్డి హై కమాండ్‌కు కోట్లు ముట్టజెప్పారని కోమటి రెడ్డి ఆరోపణలు చేశారు. దమ్ముంటే వీటిపై విచారణ కమిషన్ వేసుకో రేవంత్ రెడ్డి అని ప్రశాంత్ రెడ్డి హెచ్చరించారు. బిల్లుల చెల్లింపునకు కమీషన్లు తీసుకుంటున్న అనిరుధ్ రెడ్డిపై విచారణ చేయించాలి. ఫార్మా సిటీని రద్దు చేసి ఫ్యూచర్ సిటీ పేరుతో దందాలు చేస్తున్న సీఎం సోదరులపై విచారణ జరపాలి. 22 ఏ పేరు మీద బ్రోకర్ల అవతారమెత్తి ప్రజలను లంచాలతో పీడిస్తున్న వారిపై విచారణ చేపట్టాలి. హైడ్రా పేరు మీద పేదల ఇండ్లపై ప్రతాపం చూపుతున్న దానిపై విచారణ చేయాలి అని పేర్కొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయని, దేవుళ్లపై ఒట్టు వేసి రైతు రుణమాఫీని పూర్తి చేయని, ఫీజు రీయిబర్స్‌మెంట్‌పై మాట తప్పిన సీఎం నైతికత గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. డైవర్షన్ రాజకీయాల్లో భాగంగా సీఎం ఇదంతా చేస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 29న ఎథిక్స్ కమిటీ మీటింగ్‌కు హాజరవుతాం. సీఎం, మంత్రులను ముందు విచారణకు పిలవాలని డిమాండ్ చేస్తాం. ఇప్పటికైనా ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకుంటే మంచిదని హితవు పలికారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, పాడి కౌశిక్ రెడ్డి, డాక్టర్ కే సంజయ్, అనిల్ జాదవ్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పాల్గొన్నారు.



# నా ఆటో మీదనే బ్యానర్ కట్టి ప్రచారం చేశా

## ఇవాళ అదే ప్రభుత్వం నా పొట్ట కొట్టింది

హైడ్రా ఆగడాలపై బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. పైసాపైసా కూడబెట్టుకొని సొంత ఇళ్లు కట్టుకుంటే హైడ్రా అధికారులు జేసీబీలతో ఇండ్లను కూల్చివేస్తుండటంతో బాధితులు రోడ్డున పడుతున్నారు. ఈ క్రమలో గండి మైసమ్మలో నా భూమిని హైడ్రా లాక్కుందని ఓ బాధితుడు చెప్పిన వీడియో వైరల్‌గా మారింది. నా స్థలం బఫర్ జోన్‌లో లేదు, కాలువ పక్కన లేదు.. అన్ని చెక్ చేసి మంచి స్థలంలోనే కొన్నాను, అయినా సరే హైడ్రా వాళ్లు వచ్చి నా భూమిలో కంచె వేశారు.

నేను కోర్టులో కేసు వేస్తే తీర్పు కూడా నాకు అనుకూలంగానే వచ్చిందని.. అప్పుడు తహసీల్దార్ దగ్గరికి పోతే కట్టుకోండి అన్నాడు. మళ్లీ మరో తహసీల్దార్ వచ్చి ఇళ్లు కూల్చేశాడని ఆవేదన వ్యక్తం చేశాడు.ప్రజల కోసం అనుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశాము. నా ఆటో మీదనే బ్యానర్ కట్టి, మైక్ పెట్టి ప్రచారం చేశాను. ఇవాళ అదే ప్రభుత్వం నా పొట్ట మీద కొడుతుందని నేను అనుకోలేదని వాపోయాడు.



# బీసీ మంత్రుల జోలికొస్తే ఊరుకోం




**నాగర్‌కర్నూల్ :** రాష్ట్రంలో బీసీ మంత్రుల జోలికొస్తే బీసీ సమాజం చూస్తూ ఊరుకోదని బీసీ జాగృతి సే న రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణయాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవా రం జిల్లా కేంద్రంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బీసీ జాగృతి సేన ము ఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఆ యన మాట్లాడుతూ మంత్రి కొండా సురేఖ త న కూతురు మాట్లాడిన మాటలతో తనకు ఎ లాంటి సంబంధం లేదని, ఆమె వ్యక్తిగత అభి ప్రాయమని వివరణ ఇచ్చిన తర్వాత కూడా ఆమెపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎమ్మె ల్యేలు, నాయకులు డిమాండ్ చేయడం సమం జసం కాదన్నారు. గతంలో మంత్రి పదవి రా లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, జగ్గారెడ్డి తదితరులు తీవ్ర వ్యా ఖ్యలు చేసినప్పుడు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. బీసీ ప్రజాప్రతినిధులను మను షులుగా కూడా గౌరవిం చడం లేదని, బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను సహించబో మని స్పష్టం చేశారు. అగ్రవర్ణ నాయకుల వ్యాఖ్యలు గుర్తు రావా అని ప్రశ్నించారు. బీసీలను అవమానించే నాయకులకు వచ్చే ఎన్నికల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన బుద్ధిచెబుతామ ని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో జా తీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అ ధ్యక్షుడు కాళ్ల నిరంజన్, జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ కుంభం మల్లేష గౌడ్, బీసీ మహిళా జిల్లా అధ్యక్షురాలు రేణు

# పీఆర్సీని ప్రకటించాలి




**కాగజ్‌నగర్ టౌన్:** రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 3సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పీఆర్సీని వెంటనే ప్రకటించాలని పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పులగం దామోదర్ రెడ్డి డిమాండ్‌చేశారు. బుధవారం పద్మశాలి భవన్‌లో నిర్వహించిన జిల్లా సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పులగం దామోదర్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి మహేందర్‌రెడ్డి మాట్లాడారు.

పెండింగ్ డీఏల్ విడుదల చేయాలని, సీపీఎస్ రద్దుచేయాలని, రేషనలైజేషన్ జీవో నంబరు 25ను సవరించాలని, అన్ని పాఠశాలలను బలోపేతం చేయాలని, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీచేయాలని బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని, తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు.

అనంతరం 202 6-27సంవత్సరానికి నూతన జిల్లాకా ర్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు, సంఘం ప్రతిని ధులు పాల్గొన్నారు

# రేషన్ కార్డుల మీద మంత్రుల ఫొటోలు

## ఎందుకు నిలదీసిన మహిళ




**ఖమ్మం:** రాష్ట్రంలో రేషన్‌కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వం జారీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులపై సీఎం, మంత్రులు ఫొటోలు ప్రింట్ చేయడంపై ప్రజల నుంచి నిరసన వ్యక్తమవుతున్నది. సుదీర్ఘ కాలం ఉండే రేషన్‌కార్డులపై సీఎం, మంత్రి ఫొటోలు ఉండటం ఏమిటని బీజేపీ సహా విపక్షాలు, వివిధ వర్గాల నుంచి ప్రశ్నలు తలెత్తుతున్నాయి.తాజాగా ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంపై ఖమ్మం జిల్లాకు చెందిన ఓ మహిళ ఆగ్రహం వ్యక్తం చేసింది. రేషన్ కార్డుల మీద మంత్రుల ఫోటోలు వేయడం ఎన్నడు చూడలేదు. రేపు రాహుల్ గాంధీ ప్రధాని అయితే కరెన్సీ నోట్ల మీద అతని ఫొటోలు వేస్తారా మొత్తం ఖమ్మం మంత్రుల అందరి ఫొటోలు వెయ్యకపోయారా.. ఏందీ ఈ గలీజ్ యవ్వారమని మండిపడింది. ఇప్పుడు ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.